# విషూచికా మంత్రకథనం

## (యోగవాసిష్టాంతర్గతం)

**తస్యా మంత్రః |**

ఓం హ్రీం హ్రాం రీం రాం విష్ణుశక్తయే నమః |
ఓం నమో భగవతి విష్ణుశక్తిమేనాం ఓం హరహర
నయనయ పచపచ మథమథ ఉత్సాదయ
దూరేకురు స్వాహా హిమవంతం గచ్ఛ జీవ సః సః
సః చంద్రమండల గతోఽసి స్వాహా ||

అర్థం – విష్ణువు యొక్క ఓం, హ్రీం, హ్రాం, రీం, రాం అను శక్తులకు నమస్కరిస్తున్నాను. ఆ విష్ణు శక్తులు (విషూచికా ప్రభావమును) హరించి, తీసుకువెళ్ళి, కాల్చి, చిలికి, నాశనము చేయుచూ దూరము చేసి, హిమలయములలోకీ పంపుతూ (ఆ జీవసూచికను) చంద్రమండలములోకొ పంపుగాక

ఇతిమంత్రీ మహామంత్రం న్యస్య వామకరోదరే |
మార్దయే దాతురాకారం తేన హస్తేన సంయుతః
||

అర్థం – ఈ మహామంత్రమును మంత్రి (మంత్రసిద్ధి కలిగినవారు) యొక్క ఎడమ అరచేతిలో న్యాసము చేసి, ఆ హస్తముతో బాధకలుగు ప్రదేశములో మర్దన చేయవలెను.

హిమశైలాభిముఖ్యేన విద్రుతాం తాం విచింతయేత్
|
కర్కటీం కర్కశాక్రన్ధాం మంత్రముద్దరమర్దితామ్ ||

అర్థం – హిమశైలాభిముఖమైన (విషూచికా) బాధ తగ్గినట్టు, కర్కటియొక్క కర్కశమైన ఆక్రందనలు, ఈ మంత్రము అనే సమ్మెట క్రింద నలిగినట్లు భావించవలెను.

ఆతురం చింతయేచ్చంద్రే రసాయనహృదిస్థితమ్ |
అజరామరణం యుక్తం ముక్తం సర్వాధివిభ్రమైః ||

అర్థం – రోగి కూడా చంద్రుని యందు ఉన్న రసాయనము (ఔషధము) తన హృదయమునందు ఉన్నట్టు, ముసలితనము మరణము లేని ముక్తిని పొందినట్టు భావించవలెను.

సాధకో హి శుచిర్భూత్వా స్వాచాన్త సుసమాహితః |
క్రమేణానేన సకలాం ప్రోచ్ఛినత్తి విషూచికామ్ ||

అర్థం – సాధకుడు శుచిగా, సమాహిత మనస్సుతో సాధన చేసిన, క్రమముగా విషూచికా బాధను పూర్తిగా నిర్మూలించగలడు.

**ఇతి గగనగతస్త్రిలోకనాథో గగనగసిద్ధ గృహీత సిద్ధమంత్రః | గత ఉపగత శక్రవంద్యమానో నిజపుర ముక్షయమాయ ముజ్జ్వలశ్రీః ||**

అర్థం – ఇటుల ఉపదేశించి ఆకాశమార్గమున అంతర్ధానమైన త్రిలోకనాథుడు, ఆకాశమార్గమునందు ఉన్న సిద్దులు కూడా ఈ సిద్ధమంత్రమును తీసుకొనగా, శక్రుడు (ఇంద్రుడు) వందనము చేయుచుండగా, అక్షయము, ఉజ్వలము అయిన తన నిజపురమునకు యేగెను.